క్లుప్తంగా

అమెరికాలో త్రైత సిద్ధాంత గ్రంథ బుక్ స్టాల్



బోధన్: అమెరికా దేశంలోని జార్జియా రాష్ట్రం అట్లాంటా నగర కేంద్రంలో ఆదివారం తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం నిర్వహించిన బతుకమ్మ,దసరా వేడుకల్లో బోధన్ కు చెందిన త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి,హిందూ జ్ఞాన వేదిక సభ్యులు దైవ జ్ఞాన ప్రచారంలో భాగంగా త్రైత సిద్ధాంత గ్రంథాల పరిచయం, ప్రచారం నిమిత్తం బుక్ స్టాల్‌ను నిర్వహించారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత,అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను బుక్ స్టాల్‌లో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. దసరా పండుగ విశిష్టతను వివరించినట్లు పేర్కొన్నారు.బుక్ స్టాల్ నిర్వాహకులు ఆవుల వెంకట్ రమణా రెడ్డి,వనజ,నాగలలిత, నాగరుద్ర తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళులు



వేల్పూర్: స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్‌సింగ్ జయంతి సందర్భంగా వేల్పూర్ మండలం జాన్కంపేట్, పచ్చలనడ్కుడ గ్రామాలలో ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ముప్కాల్ మండల గౌడ సంఘ కార్యవర్గం ఎన్నిక



బాల్కొండ: ముప్కాల్ మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తిని రాజేశ్వర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా సదానంద్‌గౌడ్, కార్యదర్శిగా సంతోష్‌గౌడ్‌లు ఎన్నికయ్యారు. గౌడ యువజన సంఘం అధ్యక్షుడిగా సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రంజిత్ గౌడ్, కార్యదర్శిగా దశరథ్ గౌడ్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌కు చెందిన రేగొండ గంగామణికి రూ. 60 వేలు, ఇందూర్ స్వప్నకు రూ. 27 వేలు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, డీసీసీ డెలిగేట్ కపిల్, మండల ప్రధాన కార్యదర్శి రమేశ్, నాయకుల నగేష్, హనుమంతు, పురుషోత్తం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని 3వవార్డు హౌసింగ్‌బోర్డు కాలనీలో పిప్రి వీరేశంకు రూ. 60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బీజేపీ నాయకుడు యమాద్రి భాస్కర్ అందజేశారు. కాలనీ వాసులు కృష్ణగౌడ్, మోహన్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు



రుద్రూర్/మాక్లూర్ : ప్రపంచ రేబిస్ వ్యాధి రేబిస్ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మాక్లూర్‌లోని పశు వైద్య శిబిరంలో పెంపుడు కుక్కలకు పశువైద్యాధికారి ఉమా సహేర్ రేబిస్ టీకాలు వేశారు.రుద్రూర్ మండల కేంద్రంలోని వెటర్నరి ఆస్పత్రిలో పెంపుడు కుక్కలకు మండల పశువైద్యాధికారి సంతోష్ రెడ్డి రేబిస్ వ్యాక్సిన్ వేశారు.ఈ సందర్భంగా మారు మాట్లాడుతూ కుక్క కాటు గాయాలకు త్వరగా టీకా తీసుకోవాలన్నారు. కుక్కలు కరిచినపుడు ప్రథమంగా చేయాల్సిన నివారణ చర్యలపై స్థానికులకు అవగాహన కల్పించారు. పశువైద్యసిబ్బంది వినిత, కల్యాణి, అహ్మద్‌పాషా, వీడీసీ సభ్యులు, పెంపుడు కుక్కల యాజమానులు, తదితరులు పాల్గొన్నారు.



నందిపేటలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



పోతంగల్‌లో పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి



ఇస్సాపల్లిలో పూజలో పాల్గొన్న వినయ్ రెడ్డి

శక్తి స్వరూపిణి నమోస్తుతే



రుద్రూర్‌లో దుర్గామాత పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు



రుద్రూర్‌లో దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న భక్తులు



మహాలక్ష్మీ ఆలయంలో చండీమాత అలంకరణలో అమ్మవారు



జాన్కంపేట్‌లో మహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు

ఆర్మూర్‌టౌన్/మాక్లూర్/పెర్కిట్/వేల్పూర్/రుద్రూర్/బోధన్‌రూరల్/నందిపేట్ : ఆర్మూర్ పట్టణంలోని చేనేత కాలనీలో వందేమాతం యూత్, శ్రీ సింహవాహిని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద ఆదివారం మహా చండీయాగం నిర్వహించారు. రాజారాం నగర్‌లోని శ్రీసూర్య కళాయూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద మంగిరాములు మహరాజ్ పాల్గొని పూజలు నిర్వహించారు. అశోక్‌నగర్ యువ యూత్ దుర్గాదేవి మాత అన్నప్రసాదానికి ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ రూ. 10వేలు విరాళం అందజేశారు. మాక్లూర్ మండలం మాణిక్‌భండార్ శివారు ఆర్టీసీ కాలనీలో సర్వసతి మాత రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా విద్యార్థులు, మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలూర్ మండలంలో దుర్గామాత మండపాలను కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. వేల్పూర్‌లో దుర్గాదేవి ఉత్సవ విగ్రహాన్ని రామాలయం నుంచి హనుమాన్ మందిరం వరకు శోభాయాత్రతో ఊరేగించారు.పడగల్ గ్రామంలో ఆరె క్షత్రియ మహిళలు రామాలయం నుంచి దుర్గాదేవి మండపం వరకు శోభాయాత్ర నిర్వహించి బోనాలు సమర్పించారు. జాన్కంపేట్‌లో మహాలక్ష్మీ రూపంలో దుర్గామాతను భక్తులు పూజించారు. రుద్రూర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయాల్లో, దుర్గామాత మండపంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ ఆలయంలో బ్రహ్మశ్రీ శ్రీకాంత్ శర్మ, దుర్గామాత మండపం వద్ద శ్రీ విశ్వమిత్ర తపోభూమి వ్యవస్థాపక అధ్యక్షుడు భక్త సురేష్ భక్తులకు ప్రవచనం ఇచ్చారు. పోతంగల్ మండలకేంద్రంలో దుర్గామాత మండపం వద్ద లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. కోటగిరి, పోతంగల్, రుద్రూర్ మండలాల్లోని దుర్గామాత మండపాలను బాన్సువాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి , మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. రుద్రూర్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి శ్రీ దుర్గామాత పల్లకీ సేవ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. బోధన్‌రూరల్ మండలం పెగడపల్లి లో శ్రీ దుర్గామాత మండపం వద్ద హోమం నిర్వహించారు. నందిపేట మండలంలో దుర్గామాత చాముండేశ్వరీ దేవిగా దర్శనమిచ్చింది. మండలంలోని కాల్‌పూర్ గ్రామంలో శ్రీ భూమయెగేశ్వర ఆశ్రమంలో చింత రమేష్ స్వామి ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు.



పడగల్ గ్రామంలో దుర్గాదేవికి బోనాలు తీసుకెళ్తున్న ఆరె క్షత్రీయ మహిళలు



వేల్పూర్ మండల కేంద్రంలో శోభాయాత్రలో గ్రామస్తులు



మాణిక్‌భండార్ ఆర్టీసీ కాలనీలో పూజలు చేస్తున్న మహిళలు



ఆర్మూర్‌లో శ్రీ సంవాహిని యూత్ ఆధ్వర్యంలో మహాచండీయాగం చేపడుతున్న అర్చకులు



పోతంగల్ దుర్గాదేవి మండపంలో శ్రీలక్ష్మీగణపతి హోమంలో పాల్గొన్న భక్తులు



పెగడపల్లిలో హోమంలో పాల్గొన్న గ్రామస్తులు



కాల్‌పూర్ ఆశ్రమంలో పూజలందుకుంటున్న అమ్మవారు

ఆలూరు యువకుడికి గ్రూప్‌-2 ఉద్యోగం



బార్ల అనిల్ రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): టీఎస్‌పీఎస్సీ ఆదివారం విడుదల చే సిన గ్రూప్‌-2 ఫలితాల్లో ఆ లూర్ మండల కేంద్రానికి యువకుడు సత్తాచాటాడు. గ్రామానికి చెందిన బార్ల అ నిల్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 248 ర్యాంకు సాధించి ఎక్సైజ్ శాఖలో ఎస్సై కొలువుకు ఎంపికయ్యాడు. ప్రస్తుతం బార్ల అనిల్ రెడ్డి ప్రస్తుతం నందిపేట త హసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్నాడు. 2017 సంవత్సరంలో అగ్నిమాపక శాఖలో ఫైర్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. అనంతరం 2024లో ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్‌గా, 2024 డిసెంబరులో గ్రూ ప్‌-4 పరీక్ష ద్వారా రెవె న్యూ శాఖలో జూనియర్ అసిస్టెంటుగా కొలువు సా ధించాడు. ఉద్యోగం చేస్తూనే ప్రస్తుతం గ్రూప్‌-2లో 379.706 మార్కులు సాధించాడు. కాగా గ్రూప్‌-3 లో సైతం 455 ర్యాంకు సాధించాడు. దీంతో యువకుడికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

గుత్ప యువతికి గ్రూప్‌-1 ఉద్యోగం



నిఖిలా రెడ్డి

మాక్లూర్: ఉమ్మడి మాక్లూర్ మండలం గుత్ప గ్రామానికి గోర్తోళ్ల నిఖిలా రెడ్డి గ్రూప్‌-1 ఉద్యోగం సాధించింది.శనివారం హైదరాబాద్‌లోని శిల్పకళాతోరణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రూప్‌-1 డీఎస్పీ పోస్టు నియామక పత్రం అందుకుంది. నిఖిలా రెడ్డి ఒకటి నుంచి ఏడో తరగతి వరకు స్థానిక గుత్ప ప్రభుత్వ పాఠశాలలో, ఎనిమిదో నుంచి పదో తరగతి నిజామాబాద్‌లోని కాకతీయ పాఠశాలలో చదివింది. దీంతో గుత్ప గ్రామస్తులు ఆమెకు నిఖిలా రెడ్డికి అభినందనలు తెలిపారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు

హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్

- ఆర్‌ఎస్‌ఎస్ ఇందూర్ విభాగ్ సహ కార్యవాహ వరంగంటి శ్రీనివాస్



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ ఇందూర్ విభాగ్ సహ కార్యవాహ వరంగంటి శ్రీనివాస్

ఆర్మూర్ : హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్‌ఎస్‌ఎస్ కృషి చేస్తోందని ఆర్‌ఎస్‌ఎస్ ఇందూర్ విభాగ్ సహ కార్యవాహ వరంగంటి శ్రీని వా స్ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్‌ఎస్‌ఎస్ పెద్ద బజార్ శాఖ ఆధ్వర్యంలో ఆర్మూర్‌లోని ఆలూరు రోడ్డులో గల గురడి సంఘంలో, పెర్కిట్ – కోటార్మూర్ శాఖ ఆధ్వర్యంలో విశాఖ కాలనీలోని నవ్యభారతి స్కూల్ లో విజయదశమి ఉత్సవాలను వేరు వేరుగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఆర్‌ఎస్‌ఎస్ 1925లో ప్రారంభమై నేడు అనేక దేశాలలో పనిచేస్తోందన్నారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. మరో అతిథి డాక్టర్ ముత్యం రెడ్డి మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందూత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలను స్వాగతించాలని కోరారు. సేవా కార్యక్రమాలు ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రజలకు చేరువ చేశాయన్నారు. స్వయం సేవక్‌లు పాల్గొన్నారు.



హాజరైన ఆర్‌ఎస్‌ఎస్ సేవకులు

ఆధార్ కేవైసీ చేయించుకోవాలి



అమ్రాద్‌లో ఆధార్ కేవైసీ చేయించుకుంటున్న ఉపాధి హామీ కూలీలు

మాక్లూర్: ఉపాధి హామీ జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఆధార్ ఈ కేవైసీ చేయించుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ మండల అధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండలంలోని అమ్రాద్ గ్రామంలో జరిగిన జాబ్‌కార్డుదారుల ఆధార్ ఈ కేవైసీ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడారు. ఉపాధి హామీ పనులు చేస్తున్నప్పటికి కొందరు జాబ్‌కార్డుదారులకు బ్యాంకులో డబ్బులు రావటం లేదన్నారు. కేవైసీ చేయించుకోకపోవటం తోనే అలా జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లోను గ్రామ పంచాయతీల వద్దకు వచ్చి ఈ కేవైసీ చేస్తున్నామని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

వెన్న ముద్దల బతుకమ్మ



నందిపేటలో బతుకమ్మ వేడుకలో ఆర్యవైశ్య మహిళలు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్య మహిళలు బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఎనిమిదో రోజు వెన్న ముద్దల బతుకమ్మను పూలను పేర్చారు. నంది ఆలయంలో మహిళలు ఉయ్యాల పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు.

ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడిగా గంగాధర్

ఆర్మూర్: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన బాణాల గంగాధర్ ను ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఎన్నికల చైర్మన్ పస్క సుధాకర్, ఎన్నికల అధికారి ప్రసాద్ ఆదివారం ఇజ్రాయిల్ నుంచి తెలిపారు. ఇజ్రాయిల్ లోని రామాతగన్ పట్టణంలోని లూనా పార్క్ లో ఎన్నికలు నిర్వహించగా గంగాధర్ తో పాటు దొడ్లె స్వామి పోటీలో నిలిచారన్నారు. 1405 మంది సభ్యులలో 702 మంది ఓటు హక్కును వినియోగించుకోగా గంగాధర్ కు 458 ఓట్లు, స్వామికి 228 ఓట్లు రావడంతో గంగాధర్ విజయం సాధించినట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా మంగళారపు రాజు(అంకాపూర్) ప్రధాన కార్యదర్శిగా పోతుపల్లి చిన్న, కోశాధికారిగా కుంట శ్రీనివాస్ గౌడ్ (తిమ్మాపూర్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ లో ఉపాధి పొందుతున్న తెలంగాణ వారి సమస్యలు పరిష్కరించడంతో పాటు తెలంగాణ ప్రాంతంలో తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలను యథావిధిగా కొనసాగిస్తామన్నారు. ఈసందర్భంగా ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ సభ్యులు అసోసియేషన్ సభ్యులుగా మహేష్ మెరుగు, దూడ రవి, మహేష్ గౌడ్ , తిరుపతి గౌడ్ లు హర్షం వ్యక్తం చేశారు.



ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బాణాల గంగాధర్

అయ్యప్ప గర్భగుడి పనులు ప్రారంభం


నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండల కేంద్రంలోని శ్రీ కేదారీశ్వర ఆశ్రమంలో నూతనంగా నిర్మిస్తు న్న అయ్యప్ప స్వామి ఆలయంలో గర్భగుడి పనులను శనివారం ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమం తరపున పేదలకు కంటి చికిత్స శిబిరాలను నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నామన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు మందమహిపాల్, సిలిండర్ లింగం, బైండ్ల ప్రశాంత్, మన్నె సాగర్, అశోక్, శ్యామ్‌గౌడ్, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మంగిరాములు మహరాజ్

దుబాయ్ వేదికపై జయ రెడ్డి ప్రదర్శన

ఆర్మూర్ : ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మనవరాలు జయ రెడ్డి దుబాయ్ లో ఇండియన్ పీపుల్స్ ఫోరం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాంస్కృతిక వైభవం బతుకమ్మ సంబురాల్లో కూచిపూడి నాట్యప్రదర్శనతో వీక్షకులను ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు సీఎన్ రామచంద్ర రా వు, నిజామాబాద్, మెదక్, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, డీకే అరుణ, ఎమ్మెల్సీ అంజి రెడ్డి హాజరయ్యారు. జయ రెడ్డి తో పాటు ఆమె తల్లి సుచరిత రెడ్డిని బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి సత్కరించారు. జయ రెడ్డిని తీర్చి దిద్దిన నాట్య గురువు డాక్టర్ నవ్య నందినిని అభినందించారు.



జయ రెడ్డిని అభినందిస్తున్న రామచంద్ర రావు

కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి

రెంజల్(బోధన్): కులాంతర వివాహాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. మండలంలోని బోర్గాం గ్రామంలో ఆదివారం మహాత్మ జ్యోతి బాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావం సందర్భంగా కుల నిర్మూలన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కులాంతర వివాహాలు చేసుకున్న వారిని పరువు పేరుతో దాడులు, హత్యలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాద రాజకీయాలే కారణమని విమర్శించారు. కుల, మతాంతర ప్రేమ వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం, పోలీసులు రక్షణ కల్పించాలని, వారికి రూ. 10 లక్షల ప్రోత్సాహకం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న, గుమ్ముల గంగాధర్, పార్వతి రాజేశ్వర్, డివిజన్, మండల ప్రతినిధులు నసీర్, ఒడ్డెన్న, సుల్తాన్, సాయిలు, పోశెట్టి, మల్లేశ్, గోపాల్, చాకలి సాయిలు, మక్కన్న, తరుణ్, సుదర్శన్‌గౌడ్, జబ్బార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



బోర్గాం గ్రామంలో మాట్లాడుతున్న నాగన్న

అడుగుకో గుంత...

దొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని నూత్‌పల్లి నుంచి జీజీ నడ్కుడ, గాదేపల్లి, చిన్నయానం గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డు వర్షాలకు మరింత అధ్వానంగా మారింది. మూడు కిలో మీటర్ల దారిలో వాహనాలు నడపలేని విధంగా అడుగుకో గుంత ఏర్పడింది. బైకులు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఈ రోడ్డుపై ఆర్టీసీ బస్సులు, ఆటో లు, ద్విచక్ర వాహనాలు నడపాలంటేనే జంకుతు న్నారు. కొత్త రోడ్డు కోసం ఆర్‌అండ్‌బీ శాఖకు 2023లో రూ.3.20కోట్లు మంజూరైయ్యాయి. ఇప్పటి దాకా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో అధికారులు టెండరును రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని భావిస్తున్నారు. తాత్కాలికంగా మొరం పోసి గుంతలను పూడుస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈ రఘు 'సాక్షి'కి తెలిపారు.





జీజీ నడ్కుడకు వెళ్లే దారిలో గుంతలు

హెడ్‌పోస్టాఫీస్‌లో స్వచ్ఛ భారత్

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మహాత్మా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని గోల్‌బంగ్లా వద్ద గల హెడ్‌పోస్టాఫీస్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్ మాట్లాడారు. పోస్టాఫీస్ సిబ్బంది, సంస్థ సభ్యులున్నారు.

మరమ్మతులు చేపడుతాం

ఆర్మూర్‌టౌన్: పట్టణానికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే జలత్‌పూర్ వద్ద మోటార్ కాలిపోయిందని, త్వరగా మరమ్మతులు చేపడుతామని మున్సిపల్ ఏఈ కిరణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతె నీటి సరఫరా రోజు విడిచి రోజు ఇస్తామన్నారు. అత్యవసరం ఉన్న చోట ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తామన్నారు.